తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
08 జనవరి 2026
పేజీలు : 8
Follow :



## బయ్యారం గ్రామంలో అండర్ 17
# బాలుర కబడ్డీ పోటీలు

❍ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం : మంత్రి వాకాటి శ్రీహరి..
❍ గెలుపు ,ఓటమిల్లో పాఠాలను మార్గదర్శకంగా చేసుకోవాలి : మంత్రి సీతక్క..




**పినపాక, జనవరి 07 (జనంసాక్షి):** 69వ జాతీయస్థాయి అండర్?17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి ఒ మత్స్య, క్రీడలు ఒ యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా & శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారం భోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది. అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ

మిగతా 2లో



మహిళలకు అనువైన చీరలు అందించిన
## ఘనత కాంగ్రెస్ సొంతం
### ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

**చౌటుప్పల్ జనవరి 7(జనంసాక్షి):** మహిళల హుందాతనాన్ని పెంచే విధంగా ఖరీదైన చీరలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సొంతమని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందించిన చీరలను చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ కార్డుకు నోచుకోని కుటుంబాలకు రేషన్ కార్డులను అందించడం, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ అందించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముద్ద శోభ కొండల్, జంగం వెంకటమ్మ అంజయ్య, మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ బద్ది లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వివోఏ సంతోష, అంగన్ వాడి పూదరి పారిజాత, ఎంగలి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## 'నో హెల్మెట్ - నో పెట్రోల్'.. నిబంధనలు కఠినతరం

**చండూరు జనవరి 7 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చండూరు మండలంలో ట్రాఫిక్ నిబంధనలను కఠిన తరం చేశారు. ముఖ్యం గా మండల పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో 'నో హెల్మెట్ - నో పెట్రోల్' (హెల్మెట్ లేకుంటే పెట్రోల్ లేదు) అనే విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల నేపథ్యంలో..**
ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు చండూరు పోలీసులు మరియు పెట్రోల్ బంక్ యజమాన్యాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం అమలులోకి వచ్చింది.

**వెనక్కి తగ్గుతున్న వాహనదారులు..**

**అవగాహన కల్పిస్తున్న బంకు సిబ్బంది**
చండూరు మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సిబ్బంది హెల్మెట్ ధరించిన వారికి మాత్రమే ఇంధనం నింపుతున్నారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వారిని సున్నితంగా తిరస్కరిస్తూ... హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను, ప్రాణ రక్షణ ఆవశ్యకతను వివరిస్తున్నారు. వాహనదారులు తమ ప్రాణాల రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.




**పోలీసుల హర్షం:**
ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు తీసుకున్న ఈ నిర్ణయానికి పెట్రోల్ బంక్ యాజమాన్యాలు పూర్తి సహకారం అందిస్తుండటంపై పోలీస్ శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ నిబంధన కేవలం జరిమానాల కోసం కాదని, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలనేదే తమ ప్రధాన ఉద్దేశమని పోలీసులు స్పష్టం చేశారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**
వాహనదారులు ఈ నిబంధనను ఒక బాధ్యతగా స్వీకరించి, పెట్రోల్ బంకులకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పోలీసులకు మరియు బంక్ సిబ్బందికి సహకరించాలని కోరుతున్నారు.

## బొమ్మనపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో
# అవకతవకలు

❍ మధ్యాహ్నం భోజనం లో విద్యార్థుల పొట్ట కొడుతున్న వైనం ❍ గత పది ఏళ్లుగా వంట మనిషిదే ఇష్టారాజ్యం ❍ విద్యార్థుల వెల్లడితో బాగోతం బట్టబయలు

**టేకులపల్లి,జనవరి 7(జనంసాక్షి):** టేకులపల్లి మండలం లోని జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అందించకుండా



మూడు రోజులు కోడిగుడ్డు అందించాల్సి ఉండగా, వారానికి ఒకసారి కోడిగుడ్డునిస్తూ, కూరగాయలను సక్రమంగా వినియోగించ కుండా, నీళ్ల చారు తోనే భోజనాలు

ప్రతిరోజు ప్రభుత్వ మెనూ ప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని అందించకుండా విద్యార్థుల పొట్ట కొడుతున్న వైనం బయటపడింది. గత కొన్ని రోజుల నుండి బొమ్మనపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన మెనూ సక్రమంగా అమలుపరచకుండా నిర్వాహకురాలు చాలీచాలని భోజనం పెడుతూ, వారానికి అందించడం పట్ల విద్యార్థులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లిన, పట్టించుకోకపోవడంతో, విద్యార్థులు స్వయంగా ఆందోళనకు దిగడంతో విషయం కాస్త గ్రామస్తులకు తెలిసింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీశారు. అధికార పార్టీ అండదండలు కలిగిన వంట

మిగతా 2లో

# బొమ్మనపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో అవకతవకలు

నిర్వాహకురాలు, ఏమాత్రం బెదురు లేకుండా ఏం చేస్తారో చేసుకోండి, భీమా వ్యక్తం చేయడం విశేషం. విద్యార్థుల తల్లిదండ్రులు వంట నిర్వాహకురాలు గదిలో సుమారు రెండు క్వింటాళ్ల బియ్యం నిలువ ఉండటం గమనించి ప్రశ్నించారు. సమాధానాన్ని దాటవేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం పెడుతున్నారా అని విద్యార్థులను ప్రశ్నించిన విలేకరులకు విద్యార్థులందరూ ముక్తకంఠంతో ప్రతిరోజు నీళ్ల చారుతో పెడుతున్నారని, వారానికో రెండు వారాలకు ఒకసారి ఒక గుడ్డు మాత్రమే పెడుతున్నారని తెలిపారు. గత 10 ఏళ్ల నుండి వంట మనిషిగా ఒక్కరే పని చేస్తున్నారని, మరో ఇద్దరు పని చేస్తున్నట్టుగా రికార్డులు ఉన్నప్పటికీ, ఆమె ఒక్కరే వంట వండుతున్నారని, విద్యార్థులు ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. పదేళ్లుగా ఇష్టారాజ్యంగా వంట మనిషి చేస్తున్న అక్రమాలను అరికట్టాలని, ఆమెను వెంటనే వంట మనిషి నుండి తప్పించాలని, ఇతరులకు అవకాశం ఇచ్చి మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించి విద్యార్థులకు




సంపూర్ణంగా కడుపు నింపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మధ్యాహ్న భోజన అవకతవకలపై వెంటనే విచారణ జరిపించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## ఎస్సై ని కలిసిన సర్పంచ్

నూతనకల్ జనవరి 7 (జనంసాక్షి)

మండల పరిధిలోని దర్శన పల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ గా ఎన్నికైన పాండవుల లింగయ్య,సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలను అందించాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో అయోధ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



టీజీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో మేనేజర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వి.సునీతను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటి నాయకులు



## సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

**రామన్నపేట, జనవరి 7 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలోని సిరిపురం నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి బుధవారం సీఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ మూడు తోట్ల అనూష రమేష్ నాయకులు పున్న వెంకటేశం, కూనూరు ముత్తయ్య, ఏళ్ల సంజీవరెడ్డి, కూనూరు లింగస్వామి, రాపోలు స్వామి, మందడి ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ గరిక సత్యనారాయణకు కురుమ సంఘం సన్మానం



**రామన్నపేట, జనవరి 7 (జనంసాక్షి):** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన గరిక సత్యనారాయణ ను కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గొంగడి కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమద్ జమీరుద్దీన్ మోటే లక్ష్మణ్ పెద్ద కురుమ కడగంచి ఎల్లయ్య, గొరిగే శేఖర్, మోటే సంతోష్ కుమార్, మోటి శీను, గొరిగే బీరప్ప, మోటి బీరప్ప, బీరుమల్లు, మోటి బీరయ్య, ముత్యాలు, మిరియాల మహేష్, మోటె గోపాల్, అరిగే బాల్రాజ్, మోటే నగేష్, లింగస్వామి, బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం గ్రామంలో అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలు

దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ ? ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ ? బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపు?ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. వాజపేయి ప్రధానమంత్రి గా వున్న కాలంలో భారత్?పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా "గెలుపు?ఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి" అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపు?ఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా




సహకరిస్తోందన్నారు. - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్డే,సర్పంచ్ చందర్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్ , ఎంపీఓ వెంకటేశ్వర రావు, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు నర్సయ్య తొమ్మిదవ వర్ధంతి సభ

**గరిడేపల్లి, జనవరి 7 (జనం సాక్షి):** వెలిదండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు సిపిఎం సీనియర్ నాయకులు నర్సయ్య తొమ్మిదవ వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని యానాల నరసయ్య చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ యానాల నరసయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో సీతారామయ్య కి ముఖ్య అనుచరుడిగా ఉండి గ్రామంలో భూమి వంచటంలో ప్రముఖ పాత్ర వహించారని కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించి సింగిల్ విండో డైరెక్టర్ గా సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా సుదీర్ఘకాలం ముప్పై సంవత్సరాలు పనిచేశాడని అన్నారు. నర్సయ్య ఆశయాలు సాధించాలంటే కేంద్రంలోని మతోన్మాద బిజెపిని కుల ద్రోలాలని ముఖ్యంగా బిజెపి తెచ్చిన ముఖ్యంగా నల్ల చట్టాలు ఇటీవల మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి పేరు మార్చి నిర్వాహార్యం చేశారని అన్నారు. ఈ పథకం రెండు వేల ఇరవై నాలుగు లో సిపిఎం కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంతో కమ్యూనిస్టుల సలహాతో వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కేంద్రం ఆనాడు తొంబై శాతం రాష్ట్రం ప్రభుత్వం పది శాతం వాటాతో వందరోజుల పని మహిళలకు వ్యవసాయ కార్మికులకు వంద రోజుల పని కల్పించాలని వచ్చిన ఈ ఉపాధి హామీ చట్టాన్ని జిరాంజీ అనే పేరుతో



మార్చి కేంద్ర ప్రభుత్వం అరవై శాతం రాష్ట్ర ప్రభుత్వం నలబై శాతం వాటా అనే కొత్త సంస్కరణలు తెచ్చిందని కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చేతగాని పనులను మానుకొని మహాత్మ గాంధీ పేరుని కొనసాగిస్తూ అప్పటి జీవ ప్రకారం కొనసాగిస్తూ వ్యవసాయ కార్మికులకు రెండు వందల రోజులు పని దినాన్ని కల్పించి ఉపాధ్యాయుని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పళ్ళ వెంక రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, తెలంగాణ మల్లి దశ ఉద్యమ నాయకులు మేకల నాగేశ్వరరావు, వెల్దండ గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య, గ్రామ ఉపసర్పంచ్ యానాల సోమయ్య, కొక్కిరేణి సర్పంచ్ దాసరి శ్రీను, కోనేగూడెం సర్పంచ్ సకినాల సైదులు, విద్యావేత్తలు పోటు సీతారామయ్య, పోటు రామారావు , మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, మండల కమిటీ సభ్యులు, వెల్దండ గ్రామ వార్డు పంచాయతీ సభ్యులు, సి పి యం గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని నర్సయ్య కి నివాళులర్పించారు.

# చైనా మాంజా స్వాధీనం చేసుకున్న పోలీసులు : వ్యక్తి అరెస్ట్

**రామన్నపేట, జనవరి 7 (జనంసాక్షి):** రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కావేటి సతీష్ తన ఇంట్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిషేధిత చైనా మాంజా ను కలిగి ఉన్నాడని సమాచారంతో రామన్నపేట ఎస్సై ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం పోలీసు సిబ్బంది ప్రశాంత్, రాఘవేందర్ లు వెళ్లి తన ఇంట్లో తనిఖీలు చేయగా 10 చైనా మాంజా బాబిన్స్ దొరికాయి. చైనా మాంజాలు అమ్మడం కాని, నిల్వ ఉంచడం కాని నేరం కావున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. నాగరాజు తెలిపారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వ నిషేధించిన చైనా మంజాను కలిగి ఉన్నట్లయితే వారి పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.








## మహిళ సమైక్య ఆధ్వర్యంలో


# పీడి శేఖర్ రెడ్డి కి ఘన సన్మానం

**కనగల్లు, జనవరి 7 (జనం సాక్షి)** జలసంచార్-జల భగీరథ పథకాన్ని ఉపాధి హామీ పనుల లో నీటి సంరక్షణ పనులను ఎక్కువ చేయించడంలో రాష్ట్రస్థాయిలోనే జిల్లాలు మదటి స్థానంలో ఉంచేందుకు కృషిచేసిన డిఆర్డిఓ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డిని బుధవారం మండల సమైక్య ఆధ్వర్యంలో శాల్వాలతో సత్కరించి మెమోటో అందజేశారు . ఈ సందర్భంగా పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ కాపాడటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సెర్ఫ్ కార్యక్రమాలతోపాటు, విస్తృతంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, జిల్లాలో వివోఏ బిల్డింగులు పూర్తయ్యేలా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేద రక్షిత, ఏవో బి అమరేందర్ గౌడ్, ఎస్సై కే రాజీవ్ రెడ్డి, ఏపీవో బి సుధాకర్, డిపిఎం వీరయ్య, ఏపీఎం మై సే శ్వరరావు, శ్రీనిధి ఆర్ఎం శ్రీలేఖ, సీసీలు విజయలక్ష్మి, ఇద్దయ్య, ప్రభాకర్, అకౌంటెంట్ లలిత, సి ఓ ధనలక్ష్మి, అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

# ద్వితీయ బహుమతి అందుకున్న నూతనకల్ క్రీడాకారులు

## ద్వితీయ బహుమతి 20000 నగదును అందజేసిన బీరం రాఘవరెడ్డి

**నూతనకల్ జనవరి 7 (జనం సాక్షి)** కేతేపల్లి మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో గత ముదు రోజులుగా నిర్వహించిన కబడ్డీ పోటీలు ముగిసినవి జిల్లా స్థాయిలో నిర్వహించిన టోర్నమెంట్లో రాష్ట్ర స్థాయి ప్లేయర్లు కూడ పాల్గొన్నారు .మొదటి బహుమతి నగదును ఆల్లగడప క్రీడాకారులకు మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి చేతుల మీద 25000 రూపాయలు అందచేశారు. రెండో బహుమతి నగదు నూతనకాల్ (బిఎస్ వై )టీమ్ కి బీరం రాఘవ రెడ్డి 20000 రూపాయలు మూడో బహుమతి అమనగల్ టీమ్ మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ 15000 రూపాయలు నాలుగవ బహుమతి నీ నడిగూడెం టీమ్ 10000 రూపాయలు జటంగి శంబయ్య 5 ప్రైజ్ మణి కేతేపల్లి టీమ్ 7000 రూపాయలు నల్లపు నాగేశ్వర్ రావు 6వ ప్రైజ్ మణి టీమ్ కేతేపల్లి 5000 రూపాయలు కుంచం అనిల్ బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో క్రీడాకారులు క్రీడ నిర్వాహకులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# భువనగిరి మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగురావేయాలి

## బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం

**భువనగిరి, జనవరి 07(జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన రాబోయే భువనగిరి పట్టణ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా వట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొంది భువనగిరి కోట పై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మున్సిపల్ వార్డులలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఐక్యత బలం చాటాలని మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల నిధులు మంజూరు చేస్తున్న విషయాలని ఇంటింటికి గడపగడపకు తీసుకువెళ్లి అభివృద్ధి అంటేనే భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , సీనియర్ నాయకులు నార్ల నర్సింగరావుగారు, చందుపట్ల వెంకటేష్ , సూర్వి శ్రీనివాస్ గౌడ్ గారు,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు జె శ్యాంసుందర్ రెడ్డి , పట్నం శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోళ్ల బిక్షపతి , పట్నం కపిల్ , పంచేద్దుల బలరాం గారు,బొర్రా రాకేష్ , నల్లమాస వెంకటేష్ , బెల్లంకొండ ఉపేందర్ , బెల్లంకొండ కిరణ్ , రత్నపురం శ్రీశైలం, ఎండి మహమ్మద్,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్ , ఇండ్ల సత్యలక్ష్మి , ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కొలిచెలిమ మల్లికార్జున్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, ఎదగాని సంతోష్, తుమ్మల నాగేష్,, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మతిలేని బిచ్చగాడిలా మాట్లాడుతున్నారు

## మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, జనవరి 07(జనంసాక్షి)** మాజీ మంత్రి కేటిఆర్ కోరలు లేని పాములాగా బుసలు కొడుతున్నాడని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ధ్వజమెత్తారు. కేటిఆర్ రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలపై భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ఊరి తీయాలని మాట్లాడటం సరికాదని కేటీఆర్ ఒక అవకాశవాద లీడర్ అని, రాహుల్ గాంధీ నిజాయితీ గల లీడర్ అని అన్నారు. రాహుల్ గాంధీ నిజాయితీ గల నాయకుడని, ప్రధాని అయ్యే అవకాశాన్ని సైతం వదులుకున్నారని అలాంటి నాయకుడిని ఉరితీయాలనడం సరికాదని ఆయన అన్నారు. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఒక్కో దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామని కేటిఆర్ తండ్రి కేసీఆర్ మాటిచ్చారని, ఆ మాట తప్పిన ఆయనకు కూడా ఊరి తీయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిట్టల బాలరాజ్, రాష్ట్ర సేవా కార్యదర్శి, పడిగెల ప్రదీప్ యువజన కాంగ్రెస్ నాయకులు, వడిచర్ల కృష్ణ యాదవ్ కాంగ్రెస్ నాయకులు, సిరిపంగ చందు ఉపసర్పంచ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు,డాకూరి ప్రకాష్, కాలియా నాగరాజ్ ఓబిసి పట్టణ అధ్యక్షులు,నాగారం శంకర్, ఎండి అసదుద్దీన్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు, నల్లమాసు రవి గౌడ్, నాయిని ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, శ్రీశైలం, బాలరాజు, నువ్వుల రాజు తదితరులు పాల్గొని నినాదాలు చేశారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

## ఆంబోతు తండ సర్పంచ్ ఆంగోతు సుగుణ సుఖ్య



**కొండమల్లేపల్లి, జనవరి 7 (జనంసాక్షి):** మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆంబోతు తండ సర్పంచ్ రామావత్ సుగుణ సుఖ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆంబోతు తండ గ్రామపంచాయతీలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రజాప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి ఇంటికి ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యంలతో పాటు మహిళలకు చేనేతతో నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, ఉపసర్పంచ్ శాంతి మంగ్త నాయక్, అంగన్వాడీ టీచర్ రమావత్ రజిత, వార్డు సభ్యులు రాము, సునీత, శ్రవణ్, దస్రియా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# వేగం కన్నా ప్రాణం మిన్న

## అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** వేగంగా గమ్యం చేరాలని ఆరాటపడే ముందు ప్రాణం విలువనీ, తనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల భవితవ్యాన్ని గురించి ఆలోచించుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పాత బస్టాండ్ లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రయాణికులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇటీవల అమలులోకి వచ్చిన నూతన చట్టాలలో రోడ్డు ప్రమాద కారకులకు కఠిన శిక్షలు నిర్దేశించబడ్డాయని, రోడ్డు యాక్సిడెంట్ కేసులో ముద్దాయిగా ఉంటే ఆ కఠిన శిక్షలు అనుభవించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. వాహనాలు నడుపు తున్నప్పుడు మద్యం సేవించడం కానీ, హెల్మెట్ ధరించకపోవడం గానీ, సీటు బెల్టు పెట్టుకోకపోవడం గానీ, రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించకపోవడం గానీ శిక్షార్హమని అటువంటి నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయాణికులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, ఉదారి యాదగిరి,శంకర్ నాయక్, పెండెం సాయిరాం గౌడ్, నాగరాజు నాయక్, రామారావు, ఏఎస్ఐ బలరాం రెడ్డి, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంలో ద్రావణాలు కషాయాల తయారీపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికే శాస్త్రవేత్త ఎ.కిరణ్

**గరిడేపల్లి, జనవరి 7 (జనంసాక్షి):** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం మూడవ రోజులో సందర్భంగా కేవీకే గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త ఏ. కిరణ్ వివిధ పంటల్లో వాడవలసిన సేంద్రియ ద్రావణాలు కషాయాల తయారీ విధానం వాటి వినియోగ పద్ధతులపై రైతులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. సేంద్రియ వ్యవసాయంలో ఈ ద్రావణాలు పంటల పెరుగుదలకు పురుగు రోగ నియంత్రణకు ఎంతో ఉపయోగకరమని ఆయన వివరించారు.అనంతరం రిటైర్డ్ శాస్త్రవేత్త బి. లవకుమార్ సేంద్రియ వ్యవసాయంలో సమగ్ర వ్యవసాయ పద్ధతులు పంటలతో పాటు పశుపోషణ సహజ వనరుల వినియోగం ద్వారా రైతుల ఆదాయం ఎలా పెంచుకోవచ్చో వివరించారు.తదుపరి డాక్టర్ పి. అక్షిత్ సాయి ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న వివిధ పథకాలు సబ్సిడీలు వాటిని పొందేందుకు అవసరమైన అర్హతలు దరఖాస్తు విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు ఏ. కిరణ్, పి. అక్షిత్ సాయిలతో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ రహిత సమాజం కోసం

## యువత ఉద్యమించాలి: జడ్జి ఎండి గౌస్ పాషా

**తుంగతుర్తి, జనవరి 7,(జనంసాక్షి)** డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత ఉద్యమించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు కోర్టు నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్‌తో పాటు గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు నమస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని పేర్కొన్నారు. తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ... డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ పనిచేయాలని, డ్రగ్స్ నియంత్రణలో పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని, సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ రజిత, ఎస్సై క్రాంతి కుమార్, ఎక్సైజ్ ఎస్సైలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్, న్యాయవాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# యువ టీం ఆధ్వర్యంలో 610 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేతి రాత పుస్తకాల పంపిణీ

## కన్వీనర్ సుధాగాని రాజు

**భువనగిరి, జనవరి 07(జనంసాక్షి)** విద్యార్థుల్లో హ్యాండ్ రైటింగ్ మెరుగుపర్చాలన్న లక్ష్యంతో భువనగిరి పట్టణంలోని 9 ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 4, 5, 6, 7వ తరగతి చదువుతున్న 610 మంది విద్యార్థులకు యువ టీం ఆధ్వర్యంలో చేతి రాత పుస్తకాలు అందచేయడం జరిగింది. జూనియర్ కాలేజీ ఆవరణలో గల ప్రభుత్వ హై స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఓఇూ) పాల్వాయి నాగవర్ధన్ రెడ్డి, యువ టీం కన్వీనర్ సూదగాని రాజు చేతుల మీదుగా విద్యార్థులకు ఆంగ్ల చేతి రాత పుస్తకాలు అందచేశారు. ఓఇూ మాట్లాడుతూ విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ మెరుగు పరచడం కోసం యువ టీం అందిస్తున్న పుస్తకాలు చాలా ఉపయోగపడ్తాయని, విద్యార్థులు ప్రతి రోజు ప్రాక్టీస్ చేసి హ్యాండ్ రైటింగ్ మెరుగు పర్చుకోవాలని కోరారు. యువ టీం కన్వీనర్ సూదగాని రాజు మాట్లాడుతూ విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతో పాటుగా హ్యాండ్ రైటింగ్ ఎంతో ముఖ్యం అని, చక్కని చేతి రాత తో మన పరిజ్ఞానాన్ని చక్కగా వివరించొచ్చు అని తెలిపారు. యువ టీం అందిస్తున్న చేతి రాత పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు కూడా ప్రతి రోజు విద్యార్థుల చేతి రాతని పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, యువ టీం సభ్యులు పోత్నక్ సన్నీ, కుసుమ సాయితేజ, చిన్నగారి నితీష్, జంగిటి వరుణ్, దాస మణి, ముదిగొండ శివ, కాసు రామకృష్ణ రాజు, బయ్యాన్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి మండల పరిధిలోగల కేశ్య తండా గ్రామపంచాయతీలోని జోగ్య తండాకు చెందిన రమావత్ వెంకట్ అనారోగ్యంతో మంగళవారం రోజున మృతి చెందాడు. జోగ్య తండ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ తిరుపతి ఆపదలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి కొంతైనా సహాయం చేయాలని మానవతా దృక్పథంతో మృతి చెందిన రమావత్ వెంకట్ భార్య సునీతకు 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట రామావత్ బీమ్లు, బిచ్చు, పకీర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. **జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# కిరాయి ఇంట్లో ఉంటూ ఇంట్లో ఎవరైనా మరణిస్తే ఇల్లు లేకపోతే ఆ బాధ వర్ణాతీతం

**భువనగిరి పట్టణ శివారులోని 700 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్**

**భువనగిరి, జనవరి 07(జనంసాక్షి)**
భువనగిరి పట్టణ శివారులోని 700 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పేద ప్రజలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలను ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేద ప్రజలతో కలిసి బంజారాహిల్స్ నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా జరిగిందని తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల సిపిఎం పట్టణ కమిటీ పోరాట ఫలితంగా 700 సర్వే నెంబర్లలో అధికారులు వచ్చి సర్వే నిర్వహించి 20 ఎకరాలు సీలింగ్ భూమిగా, 18 ఎకరాలు పట్టాగా మొత్తం 38 ఎకరాలు ఉన్నదని తెలియజేశారని అన్నారు. భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పేద ప్రజలకు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందనిన్నారు. ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక కిరాయిలు కట్టలేక పేద ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నారు. కిరాయి ఇంట్లో ఉంటూ ఇంట్లో





ఎవరైనా మరణిస్తే ఇల్లు లేకపోతే ఆ బాధ వర్ణాతీతం అనిన్నారు. గత 20 సంవత్సరాలుగా పోరాటాల నిర్వహిస్తున్న పట్టా కాగితాలకే పరిమితమయ్యారు తప్ప ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించలేదని అన్నారు. ప్రజా పాలన అంటున్న ఈ ప్రభుత్వం కనీసం ప్రజల బాధలను అర్థం చేసుకునే పరిస్థితి లేదన్నారు. 700 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పట్టణంలోని పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుడిసేవాసుల భూపోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శ వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, సిపిఎం పట్టణ నాయకులు దండగిరి, కోటగిరి వీరబ్రహ్మం, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ, పల్లెర్లగంగయ్య, గుడిసేవాసుల కమిటీ సభ్యులు దొడ్డి శంకర్, నారి కలమ్మ, అరుణ, స్రవంతి, మౌనిక, మంజుల, స్వామి, యాదగిరి, హేమలత, అంజయ్య పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ ఫలితాల్లో

## జాగృతి విద్యార్థుల ప్రభంజనం

**భువనగిరి, జనవరి 07(జనంసాక్షి)**
2025 26 విద్యా సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన డిగ్రీ 1,3,5 వ సెమిస్టర్ ఫలితాల్లో జాగృతి విద్యార్థులు టాపర్లుగా నిలిచారు . ఇట్టి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సింగన బోయిన మల్లేశం మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎప్పటిలాగే యూనివర్సిటీ స్థాయిలో తమ ఫలితాలను తామే తిరగరాస్తున్నట్టు తెలియజేస్తూ మెడల్స్ మరియు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి ,అకడమిక్ కోఆర్డినేటర్ నవీన్ ఎల్మారెడ్డి , వెంకటరమణ , బాలేశ్వర్ బస్వరాజ్,ఉపేందర్ రెడ్డి ,శ్రావణి , శైలేష్, వీరేందర్, సోనీ,రాజు తదితర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేస్తా అని మాట ఇచ్చి మరిచిపోయిన ఎమ్మెల్యే

**బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్**

**నాంపల్లి మండలం (జనంసాక్షి)**



పాత తాలూకా ఆయన నాంపల్లి మండల కేంద్రాని రెవెన్యూ డివిజన్ చేసి ,బస్ డిపో ఏర్పాటు చేయాలి అని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ అన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నాంపల్లి రెవెన్యూ డివిజన్ చెయ్యాలని గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా చేస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడం తో సిగ్గుచేటు అని అన్నారు అన్ని అర్హతలు ఉన్న నాంపల్లిని ప్రస్తుతం శాసనసభ సమావేశాలలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ ప్రకటించి నాంపల్లి మండల ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మళ్లీ నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితితో మాట్లాడి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

# చైనా మాంజాను నిషేధించాలి

**ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ**

**భూదాన్ పోచంపల్లి, జనవరి 7 (జనంసాక్షి):**



సంక్రాంతి పండుగ సంబరాల సందర్భంగా చిన్నపిల్లలు ఆనందం కోసం పతంగులు ఎగరవేస్తుంటారని, అయితే సాధారణ దారానికి బదులుగా ప్రమాదకరమైన చైనా మాంజాను వినియోగించడం వల్ల ప్రజల ప్రాణాలకు, పక్షులు మరియు వన్యప్రాణులకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ ఆందోళన వ్యక్తం చేశారు.భూదాన్ పోచంపల్లి పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జనరల్ స్టోర్‌లను సందర్శించి చైనా మాంజా అమ్మకాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిధిలో ఏ దుకాణంలో అయినా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే, ఆయా దుకాణాలను తక్షణమే సీజ్ చేసి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.చైనా మాంజా కారణంగా గతంలో అనేక ప్రమాదాలు, మరణాలు చోటుచేసుకున్నాయని, ఇది మనుషులకే కాకుండా పక్షులు, వన్యప్రాణులకు కూడా తీవ్ర హానికరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చైనా మాంజా అమ్మకాలు, కొనుగోళ్లను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, కొత్త బాబు యాదవ్, నోముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవింద్ కిరణ్‌కు అరుదైన గౌరవం మలేషియా పర్యటన

**దేవరకొండ, జనవరి 07(జనంసాక్షి)**
స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవిందు కిరణ్ కు మలేషియా పర్యటనతో పట్టాభిషేకం! కష్టేఫలి "కష్టానికి తగ్గ ప్రతిఫలం తప్పక లభిస్తుంది" అనే సామెతను నిజం చేశారు స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవిందు కిరణ్. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చూపిన నిబద్ధత మరియు నైపుణ్యం ఆదర్శప్రాయం. "చేసే పనిలో నిమగ్నమైతే, విజయం మన వెంటే" సాగినట్లు ఆయన ప్రయాణం నిరూపిస్తుంది. సంస్థ ఆయనను మలేషియా పర్యటనతో ఘనంగా సత్కరించడం తెలుగు వారిగా మనందరికీ గర్వకారణం. ఈ గుర్తింపు ఆయనకు మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది.స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జనవరి 9న మలేషియా లో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకుహాజరు కావాలని హైదరాబాద్ బ్రాంచ్ కి చెందిన గోవిందు కిరణ్ కి ఆహ్వానం అందింది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ లో అత్యుత్తమ బిజినెస్ మరియు కస్టమర్స్ కు ఉత్తమ సర్వీస్ అందించినందుకు గాను గోవిందు కిరణ్ కి ఈ అవకాశం లభించినట్లు సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ యుగంధర్ మరియు బ్రాంచ్ అధికారులు,సిబ్బంది అభినందించారు.

దండు మల్కాపురం గ్రామ అభివృద్ధికి

## శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్**

**చౌటుప్పల్ , జనవరి 7(జనంసాక్షి)**



గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం అధ్యక్షతన తొలి గ్రామసభ బుధవారం నిర్వహించారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్థులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీసాల నరసింహ, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పీఎంశ్రీ, మై భారత్ "స్పోర్ట్స్ మీట్" ఘనంగా నిర్వహించి విజేతలకు మెడల్స్ ఫీల్డ్స్ మొమెంటోలు ప్రశంస పత్రాలు అందించారు. వాలీబాల్, కబడ్డీ,కోకో,షటిల్, రన్నింగ్,తగ్గఫర్ తదితర ఆటల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరై ఆటలు ప్రారంభించిన నేరేడుచర్ల పురపాలిక కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం మానసికోల్లాసానికి వ్యక్తిగత క్రమశిక్షణ కు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం .సైదులు ,రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి,



వెంకటేశ్వర్రావు, నరసింహారావు, అన్నపూర్ణ, మాధవి, నాగమణి ,అర్జున్ వెంకటరెడ్డి, భానుమతి ,బికోజి ,రామ్మూర్తి, బాలు, జానయ్య ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, నగేష్, వినోద్, లాల్ సాహెబ్, సరస్వతి,వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.




# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మధిర, జనవరి 07 (జనంసాక్షి):**
మధిర పట్టణంలోని స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల నందు ప్రిన్సిపల్ ఎస్.కె షమీం ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరం పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాట ుచేసిన డైరీ, క్యాలెండర్ ఉద్యోగులందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంఘ బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకులాల వింగ్ రాష్ట్ర కార్యదర్శి వి .దామోదర్, టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ గురుకులాల వింగ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి రఫీ , కళాశాల ఇన్చార్జి ఎల్. రవి కుమార్, పాఠశాల కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**గరిడేపల్లి , జనవరి 7 (జనంసాక్షి):**
రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ ను సోమవారం ఆయన చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడికాటి నరసయ్య, మాజీ ఎంపీటీసీ సందీప్, మాజీ సర్పంచ్ కడప దేవధానం, గుండు అశోక్, పేరబోయిన వెంకటేశ్వర్లు, లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

సూర్యాపేట (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 23వ రోజు శ్రీనివాసుడు సింహాసనం అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు.ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని భజనలతో కీర్తనలతో ఆరాధించారు.స్వామి వారి వైభవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లని చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు తెలిపారు.భగవంతుడు భక్తసులబుడని భక్తుల కోరికలు నెరవేర్చుటలో ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్ఠి భక్తులు, మహిళా భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నేడు భక్తులందరూ నేతి దీపాలతో స్వామివారికి మంగళహారతులు ఇవ్వనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు తెలిపారు.

# వాసవి క్లబ్ దమ్మపేట నూతన కార్యవర్గం ఎన్నిక




**దమ్మపేట జనవరి 7(జనం సాక్షి):**
దమ్మపేట మండల కేంద్రంలో గల వాసవి భవన్ నందు నూతన సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. దమ్మపేట వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా బచ్చు రవిచంద్ర,సెక్రటరీ ముత్తా పుల్లారావు,ట్రెజరర్ మహంకాళి జగదీష్,రీజియన్ సెక్రటరీ మండవల్లి సురేష్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లుతూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేద విద్యార్థులకు చేయూతనిస్తూ తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం టౌన్ అధ్యక్షులు దారా ప్రసాద్,అత్తలూరు పోసి,సాయి,ప్రదీప్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# చైనా మాంజ అమ్మిన నిల్వ ఉంచిన కేసు నమోదు

**మధిర, జనవరి 07 (జనంసాక్షి) :**



సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ప్రజలందరూ సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకోవాలని మధిర టౌన్ సిఐ రమేష్ ఆకాంక్షించారు. మధిర స్టేషన్ పోలీస్ స్టేషన్లో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చైనా మాంజా ను అమ్మిన, నిల్వ ఉంచిన, ఉపయోగించిన వారి మీద పోలీస్ వారు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రజలు ఎవరైనా చైనా మాంజా క అమ్మిన, నిలువ ఉంచిన, ఉపయోగించిన వారి సమాచారం ఇచ్చిన వారికి పోలీసు వారు ఆకర్షణీయమైన పతంగులను బహుమతులుగా అందజేస్తారని తెలిపారు.

# మేడారం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

నేరేడుచర్ల (జనంసాక్షి) :
వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మేడారం గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని మార్కెట్ చైర్మెన్ బెల్లంకొండ విజయ లక్ష్మి వైస్ ఛైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం పరిసర ప్రాంత రైతులు పశుపోషకులు, పశువులకు చికిత్స చేయించుకొని పశు వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశువులకు గర్భాశయ సమస్యలకు, నులిపురుగులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి సన్నీ, వెటర్నరీ డాక్టర్లు నరేశ్, బి.రవి,ఎన్. శ్రీకాంత్, వెంకన్న,నల్లమల్ల రాకేశ్, మేడారం గ్రామపంచాయతి సర్పంచ్ పారెపల్లి సత్యనారాయణ,ఉప సర్పంచి పెద్ది సైదులు,మేడారం గ్రామపంచాయతి వార్డ్ మెంబర్లు,పల్లె వెంకన్న,గోట్టెముక్కల రామకృష్ణ,కట్ట రామరావు, మామిడి వెంకటేశ్వర్లు, రాజీవ్, గోపాలమిత్ర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

○ కూరాకుల , దిరిశాల, గొల్లపూడి కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం, జనవరి 07(జనంసాక్షి)**
బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం నగరంలో పర్యటించారు. అందులో భాగంగా పలువురి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు దిరిశాల వెంకటేశ్వరరావు (డివి) మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మరణించగా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కురాకుల పుల్లయ్య ఇటీవల మరణించగా వి వెంకటాయపాలెం లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు



దానయ్య, ఆత్మ డైరెక్టర్ బానోత్ కీమా, మాజీ ఉప సర్పంచ్ లు లాల్ సింగ్, శంకర్, నాయకులు కోటేశ్వరరావు, ఆనంద్ రావు, సత్యం, బాబు, కిరణ్, రమేష్, శంకర్, శ్రీకాంత్, శివ, సూరి పాల్గొన్నారు. అక్కడ నుండి గోపాలపురం చేరుకొని ఇటీవల మరణించిన గొల్లపూడి నరసింహారావు నివాసానికి వెళ్లి వారి కుమారుడు రాంప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో వైరా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, గొడ్డేటి మాధవరావు, పారా నాగేశ్వరరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, కోలేటి నవీన్, తోడేటి లింగయ్య, కొటారి రాఘవరావు, మహిళా నాయకులు చింతలచెర్వు లక్ష్మీ, చిత్తూరు ఇందుమతి, గొల్లపూడి సతీష్,వేగినాటి ప్రసాద్, భూక్యా అశోక్, మోహన్, నరసింహ, ఉపేందర్, వెంకట్, యువజన నాయకులు రేగళ్ళ కృష్ణ ప్రసాద్, చీకటి రాంబాబు, అబ్బూరి రామన్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.